విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి నెం. 6
మంగళవారం 5, నవంబర్ 2024



అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి : జేసీ జాహ్నవి

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమం లో వచ్చిన అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. ప్రజలు తెలియజేసిన సమస్యల గూర్చి వివరాలను అధికారులను వెంటనే అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీచేసారు. అర్జీదారులతో అధికారులు నేరుగా మాట్లాడాలని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కారం చూపాలని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవితో పాటు జిల్లా రెవిన్యూ అధికారి బి. దయానిధి, ఎస్డిసి సుబ్బలక్ష్మీ, హౌసింగు ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమాచార హక్కుపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కే కోటపాడు: సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు అడిగే ప్రతి సమాచారానికి సంబంధిత అధికారులు సమాధానం ఇవ్వాలని స్థానిక వ్యవసాయ అధికారి సోమశేఖర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ చట్టం యొక్క ఉద్దేశాలు నియమ నిబంధనలు చట్టానికి లోబడి అందించవలసిన సమాచారాన్ని ఏ విధంగా తెలియపర్చాలి అనే విషయాలను క్షుణ్ణంగా వివరించారు. పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లోగా అందించాలన్నారు. దీనిపై వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు.

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి: ఏపీ వ్య.కా.స డిమాండ్

విశాలాంధ్ర -నర్సీపట్నం: రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు, నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం వద్ద కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పనులు సంబంధించి గ్రామసభల్లో చర్చించిన అనంతరం తీర్మానం చేసి అమలు చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినప్పటికీ, స్థానిక నాయకులు చెప్పినటువంటి పనులే చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, ఉపాధ్యక్షుడు చోడే శ్రీనివాస్ చౌదరి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లు గురు బాబు,లగుడు సత్యనారాయణ,మూలపర్తి పాదాలు, నల్లబెల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

సకాలంలోనే సమస్యలకు పరిష్కారం

ఎస్పీ తుహిన్ సిన్హా



విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: సకాలంలోనే సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని, పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుహిన్సిన్హా అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఈ సోమవారం 30 ఫిర్యాదులు రాగా వాటిని ఎస్పీ నేరుగా స్వీకరించి బాధితులతో మాట్లాడారు. ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. వచ్చిన 30 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు ఉన్నాయి. ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయంచేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ తుహిన్ సిన్హా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్‌రావు పాల్గొన్నారు.

భవన నిర్మాణకార్మికులు సమస్యలపై 11న చలో అనకాపల్లి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ



విశాలాంధ్ర-చోడవరం: భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 11న అనకాపల్లి ఆర్.డి.వో కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం చోడవరంలోని భవన నిర్మాణ కార్మికులు సెంటర్ లో కార్మికులుతో సమావేశం అయ్యారు. అనంతరం కోన లక్ష్మణ మీడియాతో మాట్లాడుతూ ఉచిత ఇసుక ను ప్రభుత్వ మే అన్ని ప్రాంతాల్లో స్టాక్ పాయింట్ల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి పెండింగ్ లో ఉన్న 42వేల క్లైం లకు నిధులు మంజూరు చేయాలని, బోర్డు నుండి గతం లో దారి మళ్ళించిన నిధులు బోర్డు కి జమ చేయాలని కోరారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే సంక్షేమ బోర్డు ఫైల్ పై మొదటి సంతకం పెడతామని కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలని, లేకుంటే గత వైసిపి ప్రభుత్వంకు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు కోన నూకరాజు, కనకారావు, దేవుడు బాబు, పరమేశ్వరరావు, నాయుడు,ఎన్. అప్పారావు, ఎన్. ప్రసాద్, కె. అప్పారావు, ఈశ్వరమ్మ, మహేశ్వరి, లక్ష్మి, పాపమ్మ, మల్లేశ్వరి, దేవుడమ్మ,తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల గౌరవం నిలబెట్టాలి

విశాలాంధ్ర-నక్కపల్లి :మండలంలో వైకాపాకు చెందిన కొంతమంది గ్రామ సర్పంచులు ఎంపీటీసీలకు గౌరవం దక్కట్లేదని మాకు తెలియకుండా వర్కులు చేస్తున్నారని ఆవేదన చెందుతూ సోమవారం ఎంపీడీవో దెందుకూరి సీతారామ రాజుకు వైకాపా సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ వైకాపా మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా గ్రామాల్లో పనుల నిమిత్తం ఎస్టిమేట్లు తయారు చేస్తున్నారని ఆ విషయాన్ని తెలియపరచడం లేదని ఆవేదన చెందారు. దీనిపై తక్షణమే స్పందించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ వెలగా ఈశ్వరరావు సర్పంచులు పి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడును సన్మానించిన దేవవరపు

విశాలాంధ్ర-పాయకరావుపేట: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన బిఆర్ నాయుడును మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారి నియోటెక్ రబ్బర్ ప్రొడక్ట్స్ యజమాని దేవవరపు రాజుబాబు హైదరాబాదులో టీవీ5 కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు.

నదులు, సముద్రతీర ప్రాంతాలలో పోలీసు బందోబస్తు

ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో జిల్లాలోని సముద్ర తీర ప్రాంత లకు , నదులకు విచ్చేసి పుణ్య స్నానాలు ఆచరిస్తారని దానికి అనుగుణంగా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు. సముద్ర తీరం ప్రాంతాల వద్ద స్థానిక పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు తో పాటు యాత్రికుల రక్షణ కొరకు గజ ఈతగాళ్ళను నియమించాలని ఆదేశించారు. కార్తీక మాసం సందర్భంగా సముద్ర తీర ప్రాంతాలు ఇతర నదులు వద్ద పవిత్ర స్నానాలు ఆచరించడానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రత ఏర్పాట్లను చేశామన్నారు. పోలీసు శాఖ హెచ్చరికలు, సూచనలను పాటిస్తూ క్షేమంగా స్నానాలను ఆచరించాలని భక్తులకు సూచించారు. పోలీసు శాఖ నిబంధనలను పాటించకపోయినా, భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరించిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కార్తీక మాసంలో సోమవారాలు, ముఖ్య రోజుల్లో ఎక్కువ మంది భక్తులు శివాలయాలకు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు స్టేషను పరిధిలోని ముఖ్యమైన శివాలయాలను గుర్తించి, దేవాలయాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎటువంటి దొంగతనాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా కార్తీక మాసంలో వన భోజనాలు, పికినిక్స్ నిర్వహించే ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా చూడాలని, పెట్రోలింగు, బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఈవ్ టీజింగ్స్, చైన్ స్నాచింగ్స్, యువత మధ్య గొడవలు, కొట్లాటలు జరగకుండా చూడాలని, అన్ని ముందస్తు చర్యలను చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు.

గ్రామాల్లో జోరందుకున్న మద్యం గొలుసు దుకాణాలు...

విశాలాంధ్ర -చోడవరం: చోడవరం ప్రొహిబిషన్ &ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో మద్యం బెల్టు దుకాణాలు జోరందుకున్నాయి. గతంలో వలె పంచాయతీ వేలం పాటలో ఆసక్తి గల వారు మద్యం గొలుసు దుకాణాలు పాడుకున్నారు. గొలుసు దుకాణాల్లో 24/7 మద్యం ఏరులై పారుతోంది. కూటమి ప్రభుత్వం నిభంధనలు బ్రేక్ చేసి మరీ రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గొలుసు దుకాణాల పై అధికారులు దృష్టి పడకుండా ఉండేందుకు ప్రజా ప్రతినిధులకం, డిపార్ట్మెంట్ కు (పోలీస్, ప్రొబేషన్ & ఎక్సైజ్ తదితర) ముడుపులు అందు తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామా ల్లో గొలుసు దుకాణాలు వల్ల రాత్రి పగలు తేడా లేకుండా మందుబాబులు విచ్చలవిడి తనం అయిపోయిందని మహిళలు, స్థానికులు ఆరిపిస్తున్నారు. వీటితో బాటు తాగడం, గంజాయి సిగరెట్లు తాగేవారు, యువత ఎక్కువగా అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులై భావి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని సీనియర్లు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు అరికట్టి, స్వేచ్ఛాయుత ప్రజా జీవనానికి రక్షణ కల్పించాలని ప్రజా, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

రైతాంగం సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ఏ.పి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు సచివాలయ కార్యదర్శికి వినతి

విశాలాంధ్ర-చోడవరం: అపరిష్కృతంగా ఉన్న రైతాంగం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏ.పి.రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు చోడవరం, అంకుపాలెం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో సచివాలయాల కార్యదర్శులకు సోమవారం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ " ఒడ్డు దాటాక బోడి మల్లయ్య " అన్నట్లు కూటమి ప్రభుత్వ పాలన వుందని, రైతాంగం పై సవతి తల్లి ప్రేమ చాలించి, తక్షణమే అపరిష్కృతమైన అన్నదాతల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామ సచివాయాల ద్వారా రైతాంగం సమస్యలు ప్రభుత్వ దృష్టికి చేరాలనేది తమ ఆశయమన్నారు. ఎరువులు పురుగు మందులు అధిక ధరలకు అమ్ముతున్న దుకాణదారులు తో స్థానిక అధికారులు కుమ్మక్కై అధిక ధరలకు అమ్ముతున్నారని, ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 2024 ఎన్నికలకు ముందు రైతాంగానికి పెట్టుబడి సహాయం క్రింద ప్రతీ రైతుకు రూ. 20,000లు అందిస్తామని ప్రకటించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ దాదాపు ముగుస్తున్నను, నేటికీ రైతన్నకు ప్రభుత్వ సహాయం అందలేదన్నారు. ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పెట్టుబడులు ఎక్కువై రైతాంగం నానా ఇబ్బందుల్లో వున్నను, నేటికీ ప్రభుత్వ సహాయం అందక దిక్కుతోచని స్థితిలో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది అని తెలిపారు. ఉత్తరాంధ్రలో గల సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేయడం పై తక్షణమే అభివృద్ధి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర లో 70 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి వున్నారని, రైతాంగ ప్రాంతీయ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను అమలు వరచేందుకు కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం అయ్యిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాలైన విశాఖ ఉమ్మడి జిల్లాలు, శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాల్లో సాగునీటి చెరువులు క్రింద లక్షలు ఎకరాలు సారవంతమైన భూములుండగా, సాగునీరందక ఖరీఫ్ సీజన్ లో కూడా వర్షాధారంగా మాత్రమే పంటలు వండిoచాల్సి వస్తోందని అన్నారు. ఉత్తరాంధ్రలో ఎన్ని సాగునీటి వనరులు వున్నప్పటికీ వాటి అభివృద్ధి పై పాలకులు, ప్రభుత్వ అధికారులు తగిన శ్రద్ధ చూపకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ప్రధాన చెరువులు, గెడ్డ తదితర సాగునీటి వనరులను అభివృద్ధి చేస్తే రెండు పంటలు పండి సస్య శ్యామలం అవుతాయని తెలిపారు. అధికార కూటమి ప్రభుత్వం పెద్దలు, పాలకులు, ఇరిగేషన్ అధికారులు తక్షణమే ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం సమస్యలు పై పోరాటానికి ఇది నాంది అని, తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే అన్నదాతల ఆక్రోశానికి బలి కాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు, వ్య.కా.సం. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు మండల పరిషత్ తీర్మానం

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండల పరిషత్ సంబంధించి అభివృద్ధి పనులకు ఎంపిటిసిలు తీర్మానం చేశారు సోమవారం మధ్యాహ్నం ఎంపీపీ కోన లోవలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఎంపీటీసీల సమావేశంలో మండల పరిషత్ కు వచ్చిన నిధులపై వివరాలు ఎంపీడీవో సత్యనారాయణ తెలియజేశారు. అనంతరము గ్రామాల్లో ఎంపీటీసీలు సంబంధించి నిధులు విడుదలకు అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం నిర్వహణ ఖర్చులపై కూడా తీర్మానించారు. పలు విషయాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు బొలిశెట్టి గోవిందరావు, చోడిపల్లి అప్పన్న జడ్పిటిసి కాకర దేవి, మండల పరిషత్ ఇంజనీరింగ్ అధికారి దర్గా శంకర్, మండల పరిషత్ ఏవో రాధా ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం గ్రామ సభలో సిసి రోడ్లు, డ్రైన్లు గుర్తింపు

విశాలాంధ్ర-మాకవరపాలెం: మాకవర పాలెం మండలం జడ్. గంగవరం పంచాయతీలో పనులు గుర్తింపు ప్రణాళిక ప్రక్రియకి సంబంధించిన గ్రామసభ సోమవారం జరిగింది. గ్రామ సర్పంచ్ దుంగల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చెరువులు కాలువలు సిసి రోడ్లు సీసీ డ్రైన్లు 2025 -20 26 సంవత్సరానికి గాను ఉపాధి పథకం ద్వారా వనులను గుర్తించారు. కార్యక్రమంలో ఏపీవో వరలక్ష్మి పంచాయితీ కార్యదర్శి రాజారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

వీర జవాన్ శివ శంకర్ కు కడసారి కన్నీటి వీడ్కోలు

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

విశాలాంధ్ర-రాంబిల్లి: తల్లిదండ్రుల ఆర్తనాదాలు.. బంధువుల రోదనలు...భార్య కన్నీటి దార.. అశేష జనవాహిని అశ్రునయనాలు.. స్థానికుల అభిమానం..నేవీ,ఆర్మీ అధికారుల లాంఛనాల నడుమ జమ్మూకాశ్మీర్ శ్రీనగర్ ఆర్మీ విభాగంలో హావల్దార్ గా పనిచేస్తూ విధి నిర్వహణలో ఉండగానే శుక్రవారం గుండెపోటుకు గురై ప్రాణాలు విడిచిన శివశంకర్ అంత్యక్రియలు ఆయన స్వస్థలం దిమిలి గ్రామంలో పూర్తయ్యాయి.కాగా హావల్దార్ శివ శంకర్ మృతదేహాన్ని ఆర్మీ,నేవీ ఉన్నతాధికారులు సోమవారం గ్రామానికి తరలించారు. అనంతరం అంతిమ రథంలో బంధువులు, గ్రామస్తులు బైక్ ర్యాలీతో కొత్తూరు గ్రామానికి తీసుకుని వచ్చారు.శివ శంకర్ మృతదేహాన్ని చూసిన బంధువులు, గ్రామస్తులు,స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.ఈ అంతిమయాత్రలోఆర్మీ, నేవీ యూనిట్ ఉన్నతాధికారులు,సహచర సిబ్బంది పాల్గొని శివ శంకర్ మృతదేహంపై ఉంచిన జాతీయ జెండాను,ఆయన యూనిఫామ్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం శివ శంకర్ మృతికి గౌరవ సూచికంగా అధికారులు సుబేదార్ సుజన్ సింగ్,ఆనంద్ సింగ్,ఎన్. ఎస్.రాజ్ కుమార్, జి.యోగానంద్ లు గాల్లోకి కాల్పులు జరిపారు.తదుపరి వైకుంఠదామం వరకు తరలివచ్చిన ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వందేమాతరం,శివ శంకర్ అమర్ రహే అంటూ ఆ ప్రాంతమంతా పిక్కటిల్లేల్లా నినాదాలు మారుమ్రోగాయి.

రసవంతంగా బాలబాలికల కోకో పోటీలు

బాలికల విభాగంలో నెల్లూరు బాలుర విభాగంలో విశాఖ మొదటి స్థానం

విశాలాంధ్ర-అనకాపల్లి: మండలంలోని తుమ్మ పాలలో జరుగుతున్న 68వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు బాలబాలిక కోకో పోటీలు రసవంతంగా జరిగాయి. ఫైనల్ మ్యాచ్ బాలుర విభాగంలో విశాఖపట్నంపి ప్రకాశం జిల్లా బాలుర జట్టు మధ్య జరిగిన పోటీలో తీవ్ర ఉత్కంఠత నడుమ విశాఖపట్నం జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో విశాఖపట్నం బాలికల జట్టు నెల్లూరు జట్టుపై ఇన్నింగ్స్ తేడాతో గెలిచి పోటీల మొదటి స్థానం సాధించింది.

భూముల రీసర్వే సమస్యలు సత్వరం పరిష్కరించాలి



విశాలాంధ్ర-పాయకరావుపేట: రైతులు ఎదుర్కొంటున్న భూముల రీసర్వే సమస్యలు సత్వర పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కోరారు. తహసీల్దార్ సత్యనారాయణను కలిసి చిట్టిబాబు చర్చలు నిర్వహించారు. గ్రామాలలో జరిగిన రీసర్వేలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. వీటితోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభలో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం చేయాలని కోరారు. అలాగే జగనన్న లేఔట్ లో జరిగిన అవకతవకలపై దర్యాప్తు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి రాజేంద్రప్రసాద్, ఆర్ఐ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కార్మికుల పక్షానా... యాజమాన్యం పక్షాన...?



విశాలంధ్ర-అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటారా , యాజమాన్యం పక్షాన ఉంటారా తెలియజేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు . సోమవారం ఆందోళన శిబిరం వద్ద సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అభిజిత్ సెజ్ లో గల అభిజిత్ యాజమాన్యం అక్రమ లే అఫ్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 23 రోజులుగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా దుర్మార్గంగా వ్యవహరించడం అన్యాయమన్నారు . అభిజిత్ యాజమాన్య అక్రమ లే అఫ్ ప్రకటించినట్లుగా డెవలప్మెంట్ కమిషనర్ లేబర్ ఇప్పటికే ప్రకటించారని దీనిపై లేబరాధికారుల ప్రాసిక్యూట్ చేసి అభిజిత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు . యాజమాన్యం చట్టం విరుద్ధంగా లే అఫ్ ప్రకటిస్తే ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు . కార్మికులందరికీ బోనస్సు , బకాయి వేతనాలు ఇచ్చి అభిజిత్ పరిశ్రమను యధావిధిగా నడపాలని డిమాండ్ చేశారు . రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని గనిశెట్టి హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము , అభిజిత్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

రీ సర్వేలో కోల్పోయిన భూమిని ఇప్పించండి ...

అధికారులకు బాధితురాలు వినతి

విశాలాంధ్ర-బుచ్చయ్య పేట: జగనన్న భూ సర్వేలో జరిగిన లోటుపాట్ల సవరణ కొరకు గ్రామాలలో చేపడుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మండలంలోని మంగళాపురం గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా పలువు రైతులు రీ సర్వేలో ఉత్పన్నమైన వలు రకాల సమస్యల పట్ల డీటీ మురళి కి పలు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కుముదాం పేటలో తనకు సంబంధించిన భూమిని తన పేరిట కాకుండా ఇతరుల పేరిట మార్చి వేశారని వడ్డాదికి చెందిన దొండా లక్ష్మి ఫిర్యాదు చేశారు.ఖాతా 96లో సర్వేనెంబర్49/1లో 50 సెంట్లు, సర్వే నంబర్ 96/ 3 65 సెంట్లు, భూమి ఉండేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రిసర్వే సమయంలో తాము అందుబాటులో లేకపోవడంతో తమ సమీప బంధువులు స్థానిక రెవిన్యూ సిబ్బంది ద్వారా 1బి లో ఆన్లైన్ రికార్డులు మార్చుకున్నారని గత 40 ఏళ్ళు గా తమ పేరిట రికార్డులు, పాసు పుస్తకాలు అడంగల్ లు ఉండేవని స్థానిక రెవెన్యూ సిబ్బంది రికార్డు మార్చేశారని స్థానిక విఆర్ఓ కు పలు దపాలుగా ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయవలసిందిగా బాధితురాలు దొండా లక్ష్మి కోరుతున్నారు.

శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

విశాలాంధ్ర-నాతవరం: కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా నాతవరం మండలంలోని పలు శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ముఖ్యంగా చమ్మచింత శ్రీశ్రీ విశ్వేశ్వర అన్నపూరేశ్వరి దేవి ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి ఉత్తరవామినిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఆలయ పూజారి శర్మ శ్రీనివాస్ స్వామివారికి విశేష అభిషేకాలు పూజలు నిర్వహించడం జరిగింది.

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులు అందరూ బాధ్యతగా పనిచేయాలని ఈవోపీఆర్డి సిహెచ్. చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఇంటి పన్నులు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్వహణ, వాటిలో వానపాములు విదుదల, ఆర్టిఐ దరఖాస్తులు, బయోమెట్రిక్ అటెండెన్స్, పారిశుధ్యం తదితర చర్చించారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ప్రోహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బుచ్చయ్యపేట మండలం సీతయ్యపేట గ్రామ శివారు ప్రాంతంలో సోమవారం అక్రమంగా తరలిస్తున్న 116 మద్యం బాటిల్స్ ఒక మోటార్ సైకిల్ ను పట్టుకున్నట్లు స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఓ ప్రకటనలో తెలిపారు. తోటకూరపాలెం గ్రామానికి చెందిన లెక్కల రమణను అరెస్ట్ చేసి, మద్యం, మోటార్ సైకిల్ ను సీజ్ చేసి అనకాపల్లి కోర్టు కి తరలించామన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE AT: VIJAYAWADA.
I.P.NO. 32 OF 2024

Between:
Maddala Parvathi, W/o. M.E.V Nageswara Rao, Hindu Aged About 35 Years, D.No: 6-13/4-5/3, Jodu Bommala Center, Vijayawada, NTR District. ...Petitioner

AND

1. **Maddala Subadramma, W/o. Venkata Rao,** aged about 50 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
2. **Maddala Chantamma, W/o, Ramu,** aged about 40 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
3. **Potluri Ayyappa, C/o.Kumari,** aged about 35 years, resident of Maddalavedi Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
4. **Maddals Chinnari, W/o. Narayana Rao,** aged about 35 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli Visakhapatnam District.
5. **Shyamu, C/o. Praveena,** aged about 40 years, R/o Maddalaveedhi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
6. **Doddi Satti Babu, C/o Anji,** aged about 45 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
7. **Chavala Venkata Appa Rao, C/o.Lavanya,** aged about 45 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
8. **Moddala Shailaja, W/o. Venkata Rao,** aged about 34 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
12. **Maddala Lakshmi, W/o. Trinadh,** aged about 30 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
13. **Maddala Bhavani, W/o. Nukesh** aged about 35 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
14. **Maddala Padma, W/o.Srinivasa Rao,** aged about 38 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
15. **K.Nagamani, C/o.Srinivas,** aged about 35 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
16. **K.Sannammadu, S/o.Not known** to the petitioner, aged 50 years, R/o.Mekki Street, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
17. **P. Nukaratnam, S/o.Not known** to the Petitioner, aged about 50 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
18. **N.Satyavathi, W/o.Satti Babu,** aged about 40 years, resident of Nagapalli Street, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
19. **Melli Appala Narasamma, W/o.Govindu,** aged about 50 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
20. **Poolamdas Ramanamma, W/o. Appa Rao,** aged about 50 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
21. **Pittala Devi, W/o.Srinu** aged about 45 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
22. **Mellu Sanyasamma, W/o.Appala Raju,** aged about 40 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
23. **Lova, S/o. Naidu,** aged about 38 years, resident of Molluvari Street, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
24. **Karri Bhavani, W/o.Srinu,** aged about 30 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District.
25. **Doddi Anji, W/o.Satti Babu,** aged about 42 years, resident of Maddalavedi, Near Kothuru AN AL College, Anakapalli, Visakhapatnam District. R/o.Maddalaveedhi,
26. **Molli Ramanamma, W/o.Appala Raju,** aged 38 years, Near Kothuru AN AL College, Anakapalli, Vishakapatnam District,
27. **Chittimma, W/o.Ganapathi,** aged 38 years, R/o. Maddalaveedhi, Near Kothuru AN AL College, Anakapalli, Vishakapatnam District.

...Respondents.

పై నెంబరు I.P.లో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం ది.25-11-2024 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 25-11-2024

Vijayawada
Dt. 04.11.2024

V.Ayyappaji
Advocate for Petitioner

పల్లె పండుగలో భాగంగా గాధల
మర్రివలస లోని భూమి పూజ

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో గాధల మర్రివలస పంచాయతీ లో సోమవారం పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గ్రామపెద్దలు, సీనియర్ నాయకులు ,పంచాయతీ కార్యదర్శి వీఆర్వో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో భాగంగా సిసి రోడ్లు డ్రైనేజీలు ముగ్గుల ద్వారా వేసిన మ్యాపను పరిశీలించి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ సేల్స్ అండ్ సర్వీస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

గౌరవ అధ్యక్షులుగా సిలపరిశెట్టి ప్రసాద్ బాబు

అనకాపల్లి-అనకాపల్లి: అనకాపల్లి మొబైల్ సేల్స్ అండ్ సర్వీస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. స్థానిక న్యూకాలనీ రోటరీ కళ్యాణ మండపంలో జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా శిలపరిశెట్టి ప్రసాద్ బాబు, ప్రెసిడెంట్, వేగి అజయ్ కుమార్, సెక్రటరీ మహమ్మద్ అలీ, ట్రెజరీ చరణ్ మొబైల్స్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్ వి.రాజేష్ రావు , వి.గోపి, జాయింట్ సెక్రెటర్లు ఎస్. పవన్ రాజ్, జె. సంతోష్, కమిటీ సభ్యులు జీ నూకరాజు, ఏ.కుమార్, సాయి, హర్ష, శేషు లను ఎన్నుకున్నారు. కాగా నూతన కమిటీని అభినందించడానికి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రాంకీ హాజరుకాగా ఆయనను నూతన కమిటీ సత్కరించింది.ఈ సందర్భంగా వీరిని బీమరశెట్టి రాంకీ చేతుల మీదుగా నూతనంగా నియమితులైన కార్యవర్గ కమిటీ సభ్యులను సాలువ కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం రాంకీ మాట్లాడుతూ ఒక యూనిటీగా అనకాపల్లి మొబైల్ సేల్స్ అండ్ సర్వీస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ని ఇంత వున్నత స్థాయికి తీసుకొచ్చిన పాత కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీకి అభినందనలు తెలిపి యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యూనియన్ సభ్యులు తెలియపరిచిన సమస్యలపై స్పందిస్తూ మీ సమస్యలను మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి మీ అసోసియేషన్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ ప్రసాద్ బాబు, బి వెంకట సతీష్, కే వెంకట శివాజీ, టి రామ కృష్ణారావు, పి ప్రసాద్ రావు, టి మధుబాబు, బి నర్సింగ్, పి విజయ్ కుమార్, ఏ నూకరాజు, బి సాయి నర్సింగరావు, జిల్లా లో గల మొబైల్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు,మొబైల్స్ సాపు యజమానులు,మొబైల్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి

వీరు యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర-అనకాపల్లి: విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్పి.డబ్ల్యూ.డి యాక్ట్ 2016, దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలని నిరసన తెలియజేసి, అనంతరం డి.ఎల్.డి.ఓ మంజులవాణి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ.. సొసైటీలో దివ్యాంగుల పలు సమస్యలపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు వెళ్లడం జరిగినదని, వాటిలో ముఖ్యంగా జిల్లాలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలని. ఐక్యరాజ్యసమితి పలుమార్లు చెప్తున్నాదని. ఈ మధ్యనే జస్టిస్ వై.చంద్రచూడ్ నేతృత్వంలో ధర్మాసనం. ఈ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పటిష్టంగా అన్ని రాష్ట్రాల్లో, అన్ని జిల్లాల్లో అమలు చేయాలని దివ్యాంగులకు అన్ని ప్రభుత్వ శాఖలు అందుబాటులో ఉండే విధంగా వీరికి పూర్తి హక్కులు కల్పించాలని చెప్తుంటే. దానికి భిన్నంగా అనకాపల్లి జిల్లాలో దివ్యాంగులకు కనీస సౌకర్యాలు కల్పించలేని కలెక్టరేట్, అనకాపల్లి న్యాయస్థానం కోర్ట్, ఆర్.డి.ఓ కార్యాలయం. ఇంకా చాలా వరకు ప్రభుత్వ కార్యాలయంలో, సచివాలయాల్లో రాంపులు లేక, కనీస సౌకర్యాలు లేక జిల్లాలో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. మరి ముఖ్యంగా అనకాపల్లి న్యాయస్థానాల సముదాయం కోర్టు అంతా బహుల అంతస్తు కావడంతో దివ్యాంగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. కనీసం లిఫ్ట్ సౌకర్యం కూడా కల్పించ లేకపోవడం. ఇలా ఇంత పెద్ద పెద్ద ప్రభుత్వ శాఖల్లో ఆర్పి.డబ్ల్యూ.డి యాక్ట్ 2016, దివ్యాంగ హక్కుల చట్టం అమలు కాకపోతే. ఇంకా ప్రైవేటు సెక్టార్లలో ఎలా అమలు అవుతుందని తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ఇకనైనా ఈ ప్రభుత్వ అధికారులు స్పందించి ఆర్పి.డబ్ల్యూ.డి యాక్ట్ 2016, దివ్యాంగ హక్కుల చట్టం 2016ను పటిష్టంగా అమలు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మొల్లి చంద్రశేఖర్, శరగడం నాగభూషణం, కసిరెడ్డి అర్జున్, బానోద్ దిలీప్, శెంద్రే శశికళ తదితరు పాల్గొన్నారు.

ముదిరాజ్ లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గుడాల సత్యనారాయణ ముదిరాజ్

విశాలాంధ్ర -అనకావల్లి: తెలుగుదేశం , జనసేన, బీజేపీ లతో కూటమి గా ఏర్పడి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించినపుడు ముదిరాజ్ లకు మొండిచేయి చూపి, ఇపుడు కూడా ఎలాంటి రాష్ట్ర స్థాయి పదవులు కేటాయించలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముదిరాజ్ లకు సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తారనే నమ్మకం ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి గుడాల సత్యనారాయణ ముదిరాజ్ అన్నారు. సోమవారం స్థానిక ముదిరాజ్ భవన్ లో జరిగిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ముదిరాజ్ పదాధికారుల విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . ఆంధ్రప్రదేశ్ లో ముదిరాజ్ లు 16.5 లక్షల జనాభా ఉంటే కనీస రాజకీయ ప్రాధాన్యత ఇవ్వకపోతే మేము కూటమి పార్టీలకు ఎందుకు మద్దతివ్వాలని ముదిరాజ్ లు సంఘ్ నేతలను ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అరశాతం జనాభా లేని వారికి డజన్ల కొద్దీ పదవులు ఇస్తున్నారు. పదహారున్నర లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ లకు ఏమీ లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదన్నారు.జీవో 15/2009 ను అమలు చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ముదిరాజ్ లను బీసీ-డీ గ్రూప్ నుండి 'ఏ'కు మార్చాలి అని గుడాల సత్యనారాయణ ముదిరాజ్ కూటమి ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లో కూటమి ఎమ్మెల్యే లు, ఎంపీ లు స్థానిక సంస్థల నామినేటెడ్ పదవుల కేటాయింపులో ముదిరాజ్ లకు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చింతా శివ ముదిరాజ్ ను సంఘ సభ్యులు సత్కరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం పాలన ప్రజారంజకంగా ఉందని ప్రజలంతా సంతోషముతో ఉన్నారని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కనికెళ్ళ బాబాజీ ముదిరాజ్ అధ్యక్షత వహించగా, మొలుగు నాగేశ్వరరావు ముదిరాజ్, సూరంపూడి రఘు ముదిరాజ్, చింతా హరనాధ్ ముదిరాజ్,అనపర్తి శంకర్ రావు ముదిరాజ్,మొలుగు నర్సింగరావు ముదిరాజ్, నడుపూరి అనిల్ ముదిరాజ్, గుడాల సూర్య ప్రకాశరావు ముదిరాజ్ అధిక సంఖ్యలో ముదిరాజ్ లు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో పార్సిల్ బుకింగ్ కౌంటర్ ను తెరిపించాలి

స్టేషన్ మాస్టర్ వైసిపి వినతి

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల రైల్వే స్టేషన్ లో పార్సిల్ బుకింగ్ కౌంటర్ ను తక్షణమే తెరిపించాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ నేతృత్వంలో స్టేషన్ మాస్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా స్టేషన్ వెళుతుండగా వారిని పోలీసులు అడ్డగించారు. ఎక్కువ సంఖ్యలో స్టేషన్లోకి అనుమతించమని పదిమందికి మాత్రమే అనుమతి ఇస్తామని చెప్పడంతో కొద్దిసేపు చర్చలు జరిగాయి. అనంతరము ముఖ్య నాయకులు స్టేషన్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ. అనకాపల్లి రైల్వే స్టేషన్ లో పార్సిల్ బుకింగ్ కార్యాలయాన్ని తాత్కాలికంగా అధికారులు మూసివేసారని దీని గురించి స్టేషన్ మాస్టర్ ని సంప్రదిస్తే సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం నుండి బుకింగ్ కౌంటర్ మూసివేయుటకు ఆదేశాలు అందాయని తెలియజేశారన్నారు. ఈ రైల్వే పార్సిల్ కేంద్రం మూసివేత నిర్ణయం ద్వారా స్థానిక వ్యాపారులతో పాటుగా గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు ఉత్పన్నమవుతాయని అన్నారు. అదేవిధంగా ప్రయాణికులు కూడా వారితో పాటు లగేజీ పార్సిలు చేసుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని అన్నారు. రైల్వేలో సర్వీస్ ప్రొవేడర్ (స్మార్ట్) ఏర్పాటు ముసుగులో రైల్వే పార్సెల్ విభాగాన్ని ప్రవేటీకరణకు పూనుకోవడం దారుణం అన్నారు. హమాలీలుగా పనిచేస్తున్న కార్మికులు వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితిలు ఏర్పడుతున్నాయన్నారు. అనకాపల్లిలో రైల్వే పర్సనల్ విభాగం యధావిధిగా కొనసాగించే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు , రైల్వే శాఖ ఉన్నతాధికారులు కృషి చేయాలని కోరారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు,కసింకోట ఎంపీపీ కలగా గున్నయ్యనాయుడు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందు, కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,83 వ ఇంచార్జ్ జాజుల రమేష్,80 వ వార్డు ఇంచార్జ్ కె. ఎం. నాయుడు, 84వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ, మలసాల కుమార్ రాజా,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

వామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పూజలు

విశాలాంధ్ర -మాకవరపాలెం: మాకవరపాలెం మండలం పైడిపాల జంక్షన్ వద్ద వెలిసిన శ్రీ వామలింగేశ్వర స్వామి ఆలయంలో తొలి కార్తీక సోమ వారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దొరబాబు స్వామి వామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకలు పాలా అభిషేకాలు నిర్వహించారు. భక్తులంతా వేకువ జాము నుంచే ఆలయానికి చేరుకొని శివనామస్మరణలతో తరించారు స్థానిక సర్పా నదిలో స్నానం ఆచరించి అయ్యప్ప స్వాములు వా మలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు అధిక స్థాయిలో మహిళలు ధ్వజస్తంభం చుట్టూ కార్తీకదీపంలు వెలిగించారు.

శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-నక్కపల్లి : కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో పలు శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. ఈ మేరకు ఉపమాక శివాలయంలో భక్తులు వేకువ జాము నుంచే స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మేరకు దర్శనం కోసం వచ్చే భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర-యస్. రాయవరం: హర హర మహాదేవ శంభో శంకర అనే నామస్మరంతో భక్తుల తో శివాలయాలు కిటకిట లాడా యి కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో మండలం లోని ఎస్. రాయవరం, సర్వసిద్ధి, పెనుగొల్లు, గెడ్డపాలెం, పేద ఉప్పలం, పెదగుమ్ములూరు తదితర గ్రామాల్లో భక్తులు తెల్లవారుజామున నుండి వచ్చి శివుడు ని దర్శించుకున్నారు మండల కేంద్రం ఎస్. రాయవరం లో బుద్రేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

సచివాలయ కార్యదర్శులకు నైపుణ్యం, గణన పై శిక్షణ

విశాలాంధ్ర -చోడవరం: చోడవరం మండల పరిధిలోని గ్రామ సచివాలయ కార్యదర్శులకు నైపుణ్యం, గణన పై శిక్షణ కార్యక్రమాన్ని ఎం.పి.డి.ఓ. ఆంజనేయులు ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా ప్రయోజన పథకాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యలు పై మండల అధికారులు, ఈ.ఓ.ఆర్డీ మహేష్ సుదీర్ఘంగా శిక్షణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం, అన్ని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: స్థానిక కొత్తపేట నుండి వెళ్లే ప్రధాన పైపులైను మరమ్మతులకు గురికావడంతో కింది తెలిపిన ప్రాంతాలలో మంగళవారం నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. పైపులైను బుంగ వీధి లోని రాఘవేంద్ర కాలేజీ ప్రక్కన మరమ్మతులకు గురైందన్నారు. కావున 3, 4, 5, 11, 12 డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. బాబా మెట్ట, కాటవీధి, ఇప్పిలి వీధి, ఖాదర్ నగర్, వన్ ప్లస్ వన్ కాలనీ, పివిజి నగర్ ప్రాంతాలలో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ప్రధాన పైపులైను మరమ్మత్తులను సరిచేసిన వెంటనే నీటి సరఫరాను యధాతథంగా పునరుద్ధరిస్తామని తెలిపారు. కావున ఆయా ప్రాంత ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

కిశోర బాలికలకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : వివిధ అంశాల పట్ల కిశోర బాలికలకు సరైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోరారు. యూనిసెఫ్ సౌజన్యంతో నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ అధికారులకు జిల్లా వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సీహెచ్ఓ లద్వారా కిశోర బాలిక అవగాహన కల్పించేందుకు రూపొందించిన మాడ్యూల్ ను, బ్రోచర్లను తమ చాంబర్లో సోమవారం కలెక్టర్ విడుదల చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, వివిధ సామాజిక అంశాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర నిత్య జీవితంలో ఉపయోగపడే వివిధ విషయాలతో పాటు వారి ఆరోగ్య అవసరాలను తీర్చే విధంగా కిశోర బాలికలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నేచర్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వికాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.వి.బి. సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ లైసెన్సింగ్ అధికారి ఎస్. విద్య, డైట్ ఫ్యాకల్టీ సభ్యులు పి. రవి కుమార్, సఖి గోపాల్, నేచర్ టీం సభ్యులు నిశిత, సుభాష్, కృష్ణ, మేరువ ప్రసాద్, చైతన్య, బంగారుబాబు, మౌనిక, శు భలక్ష్మి, కరుణ పాల్గొన్నారు. ..

శ్రీ ప్రకాష్ లో ఘనంగా ప్రారంభమైన రిమ్ జిమ్ వేడుకలు

విశాలాంధ్ర-పాయకరావు పేట: శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు రిమ్ జిమ్ -2024 వేడుకలు ఘనం గా ప్రారంభ మయ్యాయి. రిమ్ జిమ్ నందు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు పాయకరావుపేట, అన్నవరం, తుని శాఖల విద్యార్థులు సుమారు 4500 మంది పాల్గొంటారు. రిమ్ జిమ్ కార్యక్రమంలో సాహిత్యం, సంగీతం, ఆటలు, క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ వంటి అనేక అంశాల మీద జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 29 రకాల పోటీలు నిర్వహిస్తామని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. రిమ్ జిమ్ కార్యక్రమం ఈ నెల 4వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు.

టిడిపి సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాద బీమా

విశాలాంధ్ర-అనకాపల్లి: జీవీఎంసీ 80వ వార్డు 232 బూత్ పరిధిలో ఉన్న కర్రి వారి వీధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి,232 బూత్ కన్వీనర్ బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి 80వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగి నాయుడు,ఆ వార్డు అధ్యక్షులు కర్రి మల్లేశ్వరరావు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జోగినాయుడు మాట్లాడుతూ. సభ్యత్వం నమోదు వాట్సాప్, టెలిగ్రామ్, ఆన్ లైన్ లో టీడీపీ మెంబర్ షిప్ పొందవచ్చని అలాగే రెన్యువల్ చేసుకోవచ్చు అని రూ.100 లతో రూ.5 లక్షల ప్రమాద బీమా టీడీపీ సభ్యత్వం రూ.100 చెల్లించి తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారని అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారని జోగి నాయుడు అన్నారు. బొడ్డేడ మురళి మాట్లాడుతూ. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందని ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు,కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం,గుర్తింపుగా మారిందని మురళి అన్నారు. మల్లేశ్వరరావు మాట్లాడుతూ. అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అని కొన్ని కుటుంబాలకు పరిమితమైన అధికారం పదవులను అందరికీ అందేలా చేసింది తెలుగుదేశం పార్టీ అని మల్లేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమములో కర్రీ సన్యాస అప్పారావు, కర్రీ గంగాధర్ రావు, కర్రి బలరాం, కర్రి అప్పలనాయుడు, కర్రి జగ్గారావు, పొలిమేర ఖాన్, కర్రీ ఈశ్వరరావు, కర్రీ శ్రీను మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రేసులో రవికుమార్..!

విశాలాంధ్ర-జామి: ఈనెల28న జరగబోయే స్థానిక సంస్థల శాసనమండలి ఉప ఎన్నికలో వైసీపీ నుంచి పలువురు నేతల పేర్లు అభ్యర్థి రేసులో వినిపిస్తున్నాయి. అయితే అనూహ్యంగా జామి మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ పేరుతో తెరపైకి వచ్చింది. ఎమ్మెల్సీ అభ్యర్థి రేసులో పలువురు మాజీ ఎమ్మెల్యేలు తాము ఉండలేమని ఇప్పటికే అధిష్టానం వద్ద చెప్పడంతోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న గొర్లె రవికుమార్ పేరును ప్రతిపాదించినట్లుగా తెలిసింది. దీంతోపాటు రవికుమార్ శాసనమండలి ప్రతిపక్షనేత, జిల్లాకు పెద్దదిక్కు అయిన బొత్స సత్యనారాయణ వద్దకు వెళ్ళి చర్చించినట్లుగా తెలిసింది. ఎన్నికలలో అవసరమైన అంశాలపై బొత్స ఆరా తీసినట్లుగా తెలిసింది. అధిష్టానం ఆదేశిస్తే తాను ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా గొర్లె రవికుమార్ వివరించినట్లుగా సమాచారం. ఇప్పటికే గొర్లె రవికుమార్ సతీమణి గొర్లె సరయు జామి జెడ్పిటిసిగా ఉన్నారు. గతంలో ఎంపిపిగా పనిచేసారు. అంతేకాకుండా మండలంలో ఎంపిటిసిలను, సర్పంచ్‌లను తన ఆదీనంలో ఉంచుకుని పార్టీ పరంగా సమర్ధమైన నేతగా పేరుసాదించారు. ఇప్పటికే ఆయనకు ఎమ్మెల్సీ టిక్కెట్‌పై మండలంలో చర్చలు జరుగుతున్నాయి.

శ్మశాన వాటికి ఆక్రమణ పై ఆర్ డి ఓ కి ఫిర్యాదు

విశాలాంధ్ర-నర్సీపట్నం(అనకాపల్లి) : మండలంలోని వేములపూడి మేజర్ పంచాయతీలో దళిత కాలనీ లో స్మశాన వాటిక, సంబంధిత రహదారి ఆక్రమణకు గురవుతుందంటూ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పలువురు నర్సీపట్నం ఆర్డిఓ వి. వి.రమణకు వినతిపత్రం సమర్పించారు. నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామం ఎస్సీ కోలని అనుకొని ఉన్న స్మశాన వాటిక మరియు రోడ్ కబ్జా గురి అయ్యింది ,స్మశాన వాటిక ను సర్వే చేసి మా స్మశాన వాటిక కు హద్దులు చూపాలని,స్మశాన వాటికకు అవసరమయ్యే ప్రహరీ గోడను, బోర్, షేడ్ నిర్మాణం చెయ్యాలని వినతిపత్రంలో కోరారు.